ఖానాపూర్‌రూరల్ : దిలావర్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఇంద్రవెల్లి : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జాన్సన్ నాయక్‌ను గెలిపించాలి

- ముమ్మరంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం
- కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి

దస్తురాబాద్ : మున్యాలలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఉట్నూర్, నవంబర్ 3 : జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, మాజీ ఎంపీటీసీ అమినాబీ మండల కేంద్రంలో శుక్రవారం ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఫకీర్‌గుట్ట, శివాజీనగర్ కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్ఎస్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకాలు రూపకల్పనలో కేసీఆర్‌కు మించిన వారు లేదన్నారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 3 : మండలంలోని లక్కారం గ్రామంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను అధిక మెజారిటితో గెలిపించాలని ప్రచారం చేశారు. పులిమడుగు గ్రామంలో మాజీ మండలాధ్యక్షుడు సింగారే భారత్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. హస్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. దంతన్‌పెల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. నర్సాపూర్(బీ) గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. సాలేవాడలోని బాబాపూర్ గ్రామంలో సల్గర్ రవీందర్ నాయకులుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మకి సీతారం, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, సర్పంచ్ భూమన్న, ఉప సర్పంచ్ కోల సత్తన్న, భూమన్న, సిడాం సోనేరావు, బలవంత్, ముంజం అనుదీప్, గంగేశ్వర్, పోసక్క, బబిత, దూట మహేందర్, సాజిత్ సిద్దికి, గంగరాజు, సల్గర్ రవీందర్, కాటం రమేశ్, కేంద్రే రమేశ్, బలిరాం, ప్రదీప్, ఉత్తమ్, నందకుమార్, జాదవ్ వసంత్, న్యాను, అజయ్, నవీన్, రజాక్, యేసు, దావీద్, సురేశ్, సాహెబ్ రావు, ప్రతమానంద్, నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, నవంబర్ 3 : ఎంపీపీ పోటే శోభా సాయినాథ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం గోపాల్ సింగ్ తండా, పాలుందిగూడ, తుమ్మగూడ, గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను అధిక మెజారిటీ గెలిపించాలని గ్రామ స్తులకు సూచించారు. వైస్ ఎంపీపీ పడ్వల్ గోపాల్‌సింగ్, ఎంపీటీసీ రాజేశ్వర్, సోన్‌కాంబ్లే శివాజీ, ప్రకాష్, హన్మంత్‌గౌడ్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి

ఖానాపూర్ రూరల్, నవంబర్ 3 : గ్రామాల్లో అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. దిలావర్‌పూర్, (కే) బావపూర్, గోడలపంపు గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. మైనార్టీ నాయకుడు కుతుబొద్దీన్, కామాజీ శ్రీనివాస్, బావపూర్ సర్పంచ్ బీర్ల నర్సయ్య, దాసరి గొండ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ బీర్ల రాజన్న, బొనగిరి రాజు పాల్గొన్నారు.

మున్యాలలో..

దస్తురాబాద్, నవంబర్ 3 : మున్యాల గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌కు మద్దతుగా ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు.

ఉట్నూర్‌రూరల్ : లక్కారంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్పీవో రమేశ్

దస్తురాబాద్,అక్టోబర్ 28 : పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలని డీఎల్పీవో రమేశ్ సూచించారు. మల్లాపూర్ గోండు గూడెం, భూత్కూర్, రేవోజిపేట, బుట్టాపూర్, దస్తురాబాద్‌లో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన సదుపాయాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు సత్యనారాయణ, అనిల్, సీఆర్పీ తిరుపతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న కాంప్లెక్స్ హెచ్ఎం, మండల నోడల్ అధికారి టీ గంగాధర్

దస్తురాబాద్, నవంబర్ 3 : విద్యార్థులకు సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం సాధన సర్వే, సీఈఏఎస్ పరీక్షలు నిర్వహించారు. 13 ప్రభుత్వ పాఠశాలల్లోని 3, 6, 9వ తరగతి విద్యార్థులకు సాధన సర్వే పరీక్షలు నిర్వహించారు. కాగా మండలంలోని వివిధ పాఠశాలను జిల్లా పరిశీలకులు తుంగురి వెంకట్రాజం, మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ హెచ్ఎం టీ గంగాధర్ సందర్శించారు. డీఆర్పీ వెంకట్రాజం,రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, సీఆర్పీలు తిరుపతి, లింగన్న, ఐఆర్పీలు జగన్,ఉదయ్ పాల్గొన్నారు.

ఘనంగా భీమన్న దేవుని జాతర

భీమన్న దేవుని ఆలయం వద్ద భక్తుల సందడి

ఖానాపూర్, నవంబర్ 3 : ఖానాపూర్‌లోని భీమన్న దేవుని ఆలయంలో శుక్రవారం జాతర ఘనంగా జరిగింది. పలు గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు భీమన్న దేవునికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గర్భాలయంలో భీమన్న గజాలకు పసుపు బండారి వేసి పూజలు చేశారు. ఖానాపూర్, కడెం, పెంబి మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

ఎన్‌సీడీ కిట్ల అందజేత

ఖానాపూర్ టౌన్, నవంబర్ 3 : బీపీ, షుగర్, కాన్సర్, థైరాయిడ్ అసంక్ర మిత వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సిబ్బంది పరీక్షలు చేశారు. నాన్ కమ్యూనబుల్ డిసీజెస్(ఎన్‌సీడీ) కిట్లను పంపిణీ చేశారు. ప్రతి రోజూ వ్యాయామం, వాకింగ్ చేయాలని అయూష్ మెడికల్ ఆఫీసర్ శ్రీవిద్య సూచించారు. ఆశ కార్యకర్తలు, సిబ్బంది రజిత, పుష్ప, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలి

ఉట్నూర్, నవంబర్ 3 : క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి పతకాలు సాధించాలని గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకుడు దిలీప్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐటీడీఏ డీడీ కార్యాలయంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపి కైన విద్యార్థులను అభినందించారు. ఉట్నూర్‌కు చెందిన పెందూర్ సతీశ్, జాతర్ల క్రీడా పాఠశాలకు చెందిన శ్రీకాంత్ జావెలిన్ త్రోలో, మడావి సోము లాంగ్ జంప్, హైజంప్‌లో ఈ నెల 6 నుంచి 9 వరకు కోయంబత్తూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఉట్నూర్ క్రీడాపాఠశాల విద్యార్థులు టేకం నరేశ్, సిడాం నవీన్, మెస్రం అంజన్న ఇటీవల మహాబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపారు. నాసిక్‌లో డిసెంబర్ 3 నుంచి జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. జిల్లా గిరిజన క్రీడాధికారి పార్థసారథి, పీడీలు హేమంత్, ఆర్ గోపాల్, పవార్ లక్ష్మణ్, రవీందర్, కోచ్‌లు సునంద్, శివకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

అభినందిస్తున్న డీడీ దిలీప్ కుమార్